
నేటి దినపత్రిక
# సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం । 1 । మార్చి । 2024 । పేజీలు : 10

## మడికొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



2 లో

# మోగా డీఎస్సీ



- నోటిఫికేషన్ విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పాత నోటిఫికేషన్ రద్దు చేసిన ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1519 పోస్టుల గుర్తింపు
- మార్చి 4 నుంచి దరఖాస్తులు స్వీకరణ
- ఆన్లైన్‌లో మోడల్ ఎగ్జామ్
- నిరుద్యోగుల్లో చిగురిస్తున్న ఆశలు





హనుమకొండ సూర్య ప్రతినిధి , ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ సర్కార్ మెగా డిఎస్సీకి సిద్ధమైంది. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభ వార్త తెలిపింది. పాత నోటిఫికేషన్ రద్దు చేసి ఆ పోస్టులకు 5,089లకు కొత్తగా

మిగతా 2లో..

## నేడు మేడిగడ్డకు రానున్న కేటీఆర్

ఏర్పాట్లను పరిశీలించిన పుట్టమధు, బాల్కసుమన్



మహాదేవపూర్, ఫిబ్రవరి 29మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజికి రాష్ట్ర బిఆర్ ఎస్ వర్కింగ్

మిగతా 8లో..

# కల్తీ కల్లోలం



- బ్యాక్ డోర్లో బ్లాక్ దందా
- నిత్యావసర వస్తువులను ఆవరించిన కల్తీభూతం
- బ్రాండ్ పేరుతో బాండ్ వేస్తున్న దళారులు
- క్వాలిటీ పై లోపించిన ఫుడ్ కంట్రోల్ అధికారుల నజర్
- అధికారుల పర్యవేక్షణలోపంతో యథేచ్ఛగా సాగుతున్న దందా

డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి29,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి వస్తువులో కల్తీ కల్లోలం మొదలైంది. ప్రజలు కూలీనాలీ పనులు చేసుకుని తమ కడుపు నింపుకునే యత్నంలో పలు కిరాణా,హోల్ సేల్,సూపర్ మార్కెట్‌లలో నిత్యావసర సామాగ్రిని ఆవరించిన కల్తీభూతం కలవరపెడుతోంది. బ్రాండ్ పేరుతో ప్రజలకు బాండ్ వేస్తున్న దళారులు దండుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ

మిగతా 2లో..



8 లో

## సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క



## మడికొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ : మడికొండ పోలీస్ స్టేషన్‌ను గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణ ను పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను, స్టేషన్ పరిధిలోని కేడీలు, డిసిలు, రౌడి షీటర్లకు సంబంధించిన వివరాలను సిపి అడిగి తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్ లో ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు నేరాలు, శాంతి భద్రత నియంత్రణ కోసం ముందస్తుగా తీసుకుంటున్న చర్యల పై సంబంధిత స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. శాఖ పరమైన సమస్యల గురించి సిబ్బందిని సిపి అంబర్ కిషోర్ ఝా అడిగి తెలుసుకున్నారు.



# మెగా డీఎస్సీ




మొదటి పేజీ తరువాయి..
5,973 జోడించి కొత్త నోటిఫికేషన్ విడుదల చేశారు. పాత నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని విద్యా శాఖ స్పష్టం చేసింది. 11, 062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గురువారం కొత్త నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎస్జీటీలు 6,508, స్కూల్ అసిస్టెంట్లు 2,629, లాంగ్వేజ్ పండిట్ 727, పీఈటీలు 182, స్పెషల్ కేటగిరిలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రిన్ సిగ్నల్ ఇచ్చింది. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్నారు. అభ్యర్థుల వయో పరిమితిని 18 నుంచి 46 ఏళ్లుగా నిర్ణయించారు. కాగా ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 5 ఏళ్లు ఏజ్ వయోపరిమితిని ఇచ్చారు. దివ్యాంగులు పదేళ్లు, ఎక్స్ సర్వీస్మెన్ 3ఏళ్లు వయో ఎరిమితిని పెంచారు.

### ఖాళీల గుర్తింపు....

ఉమ్మ డి జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీల వివరాలను విద్యా శాఖ అధికారు లు సేకరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమార 1519 ఖాళీలు ఉన్నట్లు గుర్తించారు. ఉమ్మడి జిల్లా లోని జనగామ 221, జయశంకర్ జిల్లాలో 237, హనుమకొండ జిల్లా 187, మహబాద్ 381, ములుగు జిల్లాలో 192, వరంగల్ జిల్లాలో 301 పోస్టులను కలిపి ఉమ్మడి వ్యాప్తంగా 1,519 పోస్టుల ను భర్తీ చేయనున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు నోటిఫికేషన్ విడుదల చేయగా అప్పట్లో పోస్టులు భర్తీ చేసేందుకు సిద్దమ య్యారు. ఆ తరువాత ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఫిబ్రవరి లో డిఎస్సీ నిర్వహించాల్సి ఉండగా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరి న్ని ఖాళీలను భర్తీ చేసేందుకు సిద్ధమైంది. మెగా డిఎస్సీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 11వేలకు పైగా పోస్టుల భర్తీకి అనుమతించింది. అయితే గత డిఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా అదనంగా పోస్టులు పెరగడంతో భారీ దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

### నిరుద్యోగుల్లో అనందం...

కొత్త సర్కార్ మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికే స్టాప్ నర్సులు , పోలీస్ కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా డిఎస్పీ నోటిఫికేషన్ ప్రకటించడంతో మళ్లీ పుస్తకాలతో కుస్తీకి సిద్ధమవుతున్నారు. 2017 తరువాత ఉపాధ్యాయ నియామకాలు జరగలేదు. దీంతో బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన వారిలో నిరుత్సాహం వ్యక్తమవుతోంది. ఏళ్లుగా పోస్టులు భర్తీ కాక పోవడంతో విద్యా వ్యవస్థ కుంటుపడుతోంది. ఉపాధ్యాయుల సర్దుబా టులో ఏ పాఠశాలకు కూడా పూర్తి స్థాయిలో టీచర్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మెగా డిఎస్సీ ద్వారా పోస్టులు భర్తీ చేస్తే వచ్చే విద్యా సంవత్సరం లో కొత్త పంతుళ్లు విద్యార్థులకు పాఠాలు బోదించే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో పరీక్ష నిర్వహించి ఆ తరువాత భర్తీ ప్రక్రియ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.



## కల్తీ కల్లోలం

లోపంతో యధేచ్ఛగా దందా కొనసాగుతోంది. నిత్యావసర వస్తువులైన పాలు, వంటనూనె,టీ పౌడర్,మధ్యం,మటన్, చికెన్,తదితర సరుకులను కెమికల్స్ ను ఉపయోగించి కృత్రిమంగా తయారు చేసి అస్లీ పేరుతో కల్తీని నింపి అమాయక ప్రజలకు అమ్మ చూపుతున్నారు పలుమారు పలుచోట్ల ఇటువంటి ఘటనలు పునరావృతమయిన అధికారుల పర్యవేక్షణకు లోపంతో మూడు పూవులు ఆరు కాయలుగా సాగుతోంది. అడపా దడపా తనిఖీలు నిర్వహించినా కల్తీ కేటుగాళ్ల ను కంట్రోల్ చేయలేక పోతున్నారు.సూపర్ మార్కెట్ లు,హోల్ సేల్ వ్యాపారసంస్థలు కమీషన్లకు కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.అవగాహన లేని పల్లెవాసులే టార్గెట్ గా అమ్మ చూపి లాభాలు గడిస్తున్నారు.పాస్ట్ పుడ్ సెంటర్లు,పానీపూరీమిర్చీ బండ్లు, మొబైల్ క్యాంటీన్లు,చిన్న,పెద్ద హోటల్లు, బిర్యానీ సెంటర్లు,దాబాల్లో ఆర్థికంగా ఉన్నత స్థాయి లో ఉన్న వారు తమ స్టేటస్ సింబల్ గా రకరకాల కల్తీ పదార్థాలతో తయారు చేసి వంటకాలను .తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యల్ని వారు గమనించకుండా ఆస్వాదిస్తున్నారు.కల్తీ ఆహారాలను భుజించడం వల్ల సాధారణ అనారోగ్య సమస్యలే కాకుండా ధీర్ఘ కాలిక వ్యాధులు, ప్రాణాంతక వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పలు వ్యాపార కేంద్రాలపై అధికారులు నిఘా వేసి, తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## సేవాలాల్ సేన బలోపేతం కోసం

# నూతన కమిటీలు ఏర్పాటు

### అధ్యక్షులు నందులాల్ నాయక్

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సేవాలాల్ సేనకు అనుబంధంగా సేవాలాల్ ఉద్యోగ సేన ను బలోపేతం చేయాలని గురువారం సేవాలాల్ ఉద్యోగ సేన నూతన కమిటీని నియమించడం జరిగింది. సేవాలాల్ ఉద్యోగ సేన జిల్లా కో-ఆర్డినేటర్ గా 23వ వార్డుకు చెందిన బోడా బాలాజీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేనను బలోపేతం చేయడం కోసం నూతన కమిటీలను నియమిస్తున్నామని త్వరలో అన్ని మండలాల్లో మండల సదస్సులు నిర్వహిస్తామని జాతి శ్రేయస్ కోసం పాటుపడే వారిని ఎన్నుకుంటామని అన్నారు. బోడ బాలాజీ నాయక్ జాతి కోసం అహర్నిశలు తపనపడేవారని అలాంటి వారిని ఉద్యోగ సేవలో నియమించినందుకు సంతోషంగా ఉందని వారి సేవలు జాతికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర జాతీయ జిల్లా కమిటీ నాయకులకు



కృతజ్ఞతలు తెలియజేసి జాతి శ్రేయస్సు కోసం పనిచేస్తూ జాతిమనుగడను కాపాడుతూ జాతి ని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధులు జరుపుల బాలు నాయక్ మాలోత్‌సురేష్ నాయక్, వంశీ నాయక్, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 90% రాయితీ

### మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్



తొర్రూర్ ఫిబ్రవరి 29 .మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు ఆస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీ 90% రాయితీ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అన్నారు.2022 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పనులు చెల్లించిన వారికి మాత్రమే మీ వడ్డీ రాయితీ అమలవుతుందని అన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినాటికి ఆస్తి పన్ను వడ్డీ జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని వారు తెలిపారు.. 90% వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పనులు రాయితీ కల్పించనున్నట్లు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



గూడూరు ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోనిజ డ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో గురువారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎం ప్రశాంత్ పదవ తరగతి విద్యార్థి, డి ఈ ఓ గా జి రేవంత్ పదవ తరగతి విద్యార్థి మరియు 20 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయ విద్యార్థులు మాట్లాడుతు ప్రతిరోజు టీచర్లు మాకు చదువు చెప్పటంలో ఎంత శ్రద్ధ తీసుకుంటారనే విషయము స్వయంగా నేడు తెలుసుకోగలిగామని, ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని పవిత్రమైనదని విద్యార్థులు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చీర బిక్షపతి గారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే నైపుణ్యాల అభివృద్ధికి విస్తృతమైన అవకాశం ఉంటుందని అందుకోసం విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, ఏ రోజు పాఠం ఆరోజు చదవడం, హోంవర్కులు పూర్తి చేయడం ,అభ్యసన స్థాయిలను అభివృద్ధి పరచుకోవడం , పాఠశాల పట్ల శ్రద్ధను ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండి క్రమశిక్షణతో జీవితంలో ఎదగాలని తెలుపుతూ ఉపాధ్యాయ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి సదాశివ,పి హరి శంకర్ ,ఈ సునీత, ఎం శరత్ బాబు,జి శ్రీనివాస్ ,ఎం శ్రీధర్, డి అనిల్ కుమార్, ఎండి మహబూబ్ అలీ, బి యాకలక్ష్మి ,టీ సంధ్యారాణి ,టి నిర్మల, బి సులోచన, ఈ సంధ్యారాణి, లచ్చయ్య ,అరుణ గారలు పాల్గొని విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతాం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గండు రమేష్ గౌడ్



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గండు రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికి పోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ నేతలందరూ ఆసుపత్రిలో చూపించుకోవాలని దుయ్యబట్టారు. లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రాష్ట్ర ఖజానాని హరీష్ రావు ఖాళీ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకి విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఆస్తుల చిట్టాని కేసీఆర్ కుటుంబం బయటపెట్టాలని కోరారు. కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు రామ్ రెడ్డి మరణం

### రామ్ రెడ్డి భౌతికదేహానికి నివాళులర్పించిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్

నెల్లికుదురు ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్(సూర్య) గొట్టిముక్కుల రామ్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేంధర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కుల రామ్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తో కలిసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్ రామ్ రెడ్డి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులనుఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంటకిసాన్ సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్,మాజీ ఎంపిటిసి గుగులోతు నరేష్,మాజీ వార్డు సభ్యులు హెచ్ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు సలుగు బ్రహ్మయ్య,బండి యాకయ్య,బందారపు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ ( సూర్య): హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోని జే.ఆర్.పి.. కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సాంకేతిక విజ్ఞానాల శాఖ మంత్రి దామోదరశ .రాజనర్సింహ, కూతురు త్రిష మణికంఠల వివాహ మహోత్సవానికి తోరూర్ (పాలకుర్తి) నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల .యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల .ఝాన్సీ రెడ్డి, ఇరువురు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు.

### బాల కుమారస్వామి జాతరకు రావాలంటూ

## మంత్రి సీతక్కకు ఆహ్వానం

### జాతర ఏర్పాట్లకు సహకరించాలంటూ

### పూజారుల విన్నపం



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్) : మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ఆదివాసులు జరుపుకునే జాతరలో జిల్లాలో బాల కుమారస్వామి జాతర అత్యంత ప్రాధాన్యత ఉన్న జాతర. మార్చ్ 6 నుండి 9 వరకు ఈ జాతర నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే బాల కుమారస్వామి జాతరకు రావాలంటూ మంత్రి సీతక్కకు పూజారుల సంఘం సభ్యులు కొట్టం సారయ్య, కొట్టం రాజులు ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం స్థానికుడైన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ఆధ్వర్యంలో పూజారుల సంఘం సభ్యులు మంత్రి సీతక్కని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వాపూర్ నుండి జగ్గన్నగూడెం అంకన్న గూడెం వరకు రోడ్డు మరమ్మతులు చేయించాలని, బాలా కుమారస్వామి గుడికి అలంకరణ, మరమ్మత్తులు చేసేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. కాగా పూజారుల సంఘం అభ్యర్థులను స్వీకరించిన మంత్రి తదుపరి చర్యలు నిమిత్తం జిల్లా కలెక్టర్కు సిఫారసు చేసినట్టు పూజారులు తెలిపారు

## శ్రీ జలేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ : హనుమకొండ కాకాజి కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ జలేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం బ్రాహ్మణుల వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకలలో ప్రముఖ అర్చకులు జగన్మోహన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తవ్వకాలలో జలంలో శివలింగం లభించడంతో కాలనీవాసులంతా కలసి శివుడికి జలేశ్వర స్వామిగా నామకరణం చేసి సుమారు కోటి రూపాయల ఖర్చుతో దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. గత సంవత్సరం హామీ ఇచ్చిన విధంగా శివలింగం అమ్మవారు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నంది, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, ఉపాధ్యక్షులు పెండ్యాల సురేందర్ రెడ్డి, మట్ట కార్తీక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్న తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి నరసింహారెడ్డి, మోత్కూరి ఉదయ్ కిరణ్, కోశాధికారి యానాల వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శి చీకటి రాజు, భూక్య ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### ఎలాంటి ఒత్తిడి లేకుండా

# పరీక్షలకు సిద్ధం కావాలి



### పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లాకు మంచి పేరు తేవాలి: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు పాఠాలను బోధించిన కలెక్టర్

గణపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ సూర్య: పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం ఆయన ఘనపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు మొదట పాఠశాల పరిసరాలను పరిశీలించి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎపుడు విధుల నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించి సమస్యలను నివృత్తి చేసి పరిక్షలంటే బయపడొద్దని, బాగా వ్రాయాలని విద్యార్థిలకు మనో ధైర్యాన్ని నింపారు. హాస్టల్ మౌలిక సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రం, గణితం, ఇంగ్లీషు సబ్జెక్టులలో పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధోశక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న 10 వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులల్లో వెనుకబడిన విద్యా



ర్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరిక్షలంటే బయ పడొద్దని వత్తిడిని జయించాలని చెప్పారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ కూడా చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

### పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ



శాయంపేట, ఫిబ్రవరి 29, సూర్య న్యూస్: పలు శుభకా ర్యాలలో తొలి శాసన సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి గురువారం శాయంపేట మండలంలో పాల్గొన్నారు. మండలంలోని నేరడుపల్లి, వసంతాపూర్ గ్రామాలలో వివాహ శుభ కార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు మేడిగడ్డ సందర్శన నిమిత్తం రోడ్డు మార్గాన వెళ్తున్నందున మండలంలోని మందారపేట స్టేజి వద్ద ఘన స్వాగతం పలకాలని పిలుపు నిచ్చారు. ఆయన వెంట మాజీ మండల అధ్య క్షులు గుర్రం రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ భాగ్య రమేష్, బీఆర్ఎస్ నాయకులు ఎస్కే గౌస్, సంజీవరావు, గణేష్, బేరుగు రాకేష్, సతీష్, విజయ్, రాజేందర్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజనకు దరఖాస్తులు ఆహ్వానం

### తపాల శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ నూతన స్కీమ్

కాటారం, ఫిబ్రవరి 29, మేజర్ సూర్య న్యూస్:తపాల శాఖ ద్వారా అందించే ప్రధానమంత్రి సూర్యమర్ ముస్త బజలీ యోజన పథకానికి ఆసక్తి కలవారు దరఖాస్తులు చేసుకోవాలని తపాల శాఖ మంత్రి సబ్ డివిజన్ అధికారి అజారుద్దీన్ సయ్యద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యమర్ ముస్తు బజిలీ యువజన లబ్ధిదారుల ఎంపిక బాధ్యతలను తపాల శాఖకు అప్పగించిందని పోస్టల్ అధికారి తెలిపారు. ఈ స్కీము ద్వారా దేశవ్యాప్తంగా ఇళ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40% వరకు సబ్సిడీతో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా సౌర విద్యు త్తును అందించడమే ఈ పథక ఉద్దేశమన్నారు. రోజురోజుకు పెరి గిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై మోడీ సర్కార్ దృష్టి సారించిందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో కోటి ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో సౌర విద్యుత్తు వినియోగం మరింతగా విస్తరించి సామాన్య ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.75,000 కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుంది.తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈ పథక లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమయిందన్నారు. ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు, చరవాణి నెంబర్ తదితర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తామని అజారుద్దీన్ సయ్యద్ వివరించారు.

# కులవృత్తులకు ప్రభుత్వం అండగా ఉండాలి

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కుడికాల భాస్కర్

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కుడికాల భాస్కర్ అన్నారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో కమిటీ బాధ్యులతో చేనేత ఐక్యవేదిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ప్రోత్సాహాలు అందించే విధంగా చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర భాస్కర్ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని పద్మశాలీల పక్షాన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలన్నీ కూడా పద్మశాలి కుల బాంధవులకు అందే విధంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి సుభాష్, ఉపాధ్యక్షులుఆడెపుకొమ్మాలు,ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కమిటీ సభ్యులు అందే సాంబయ్య , శ్రీనివాస్, పుట్ట రాజు, కనక కుమారస్వామి, బయ్య రాము, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.





# సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): త్రాగునీటి కొరత రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పంచాయతీ, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మిషన్ భగీరథ అధికారులతో ప్రస్తుత నీటి నిల్వలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.త్రాగునీటి కొరత రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలని, మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలోని త్రాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. ప్రయివేటు బావులను గుర్తించాలని త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అధికారులు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పైపులైన్లు పర్యవేక్షించాలని, లీకేజీలను గుర్తించి నీరు వృదాకాకుండా సత్వరమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, సి.పి.ఓ సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### చరవాణిలో కుటుంబానికి భరోసా కల్పన

ఆత్మకూర్ ఫిబ్రవరి 29, (సూర్య న్యూస్): బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందింపచేసిన కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి. వివరాల్లోకెళ్తే అక్కంపేట రామాలయ నిరుపేద బ్రాహ్మణ పూజారి నల్లాన్ చక్రవర్తుల శేషచార్యులు తల్లి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులను చరవాణి ద్వారా పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకుల ద్వారా అందింపజేశారు. ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన రామాలయ పూజారి నల్లాన్ చక్రవర్తుల శేషచార్యులు గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటినుండి పూజారి భార్య,తల్లి మాత్రమే ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్,రేషన్ బియ్యం తీసుకొని వాటితో కాలం వెల్లదీస్తున్నారు. ఇటీవల పూజారి తల్లి లక్ష్మమ్మ మృతి చెందడంతో నిరుపేద బ్రాహ్మణ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆర్థికంగా చితికిపోయి వారు పది రోజుల కార్యక్రమాలు చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న పూజారి భార్య దీనస్థితిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డికి చరవాణి ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అల్లం బాలకిషోర్ రెడ్డి నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి ఫోన్ చేసి



ఫోన్ ద్వారా పరామర్శించి వెంటనే 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ పరామర్శలో జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, పరకాల అసెంబ్లీ యూత్ కన్వీనర్ మాదాసి శ్రీధర్,అక్కంపేట గ్రామ అధ్యక్షుడు ముద్దం కృష్ణం రాజు, మనుగొండ అధ్యక్షుడు కందికొండ రాజు, మండల నాయకులు మర్రి క్రాంతి,ఉదయ్ వార్డు సభ్యులు ఓదెల రాంబాబు,పెద్దబోయిన రవి, రేగుల రాజేష్,భద్రయ్య ,కొమ్ము మల్లస్వామి,మాదాసి రాంబాబు,మహేందర్ జైపాల్, కమలుద్దిన్ పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులంతా సిద్దంగా ఉండాలి

### మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్‌లో అధికారులకు పలు సూచనలు చేసిన

### జిల్లా ఎస్పీ డా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఐ.పి.యస్

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ (సూర్య):క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా గురువారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ అధికారులతో నెల వారి నేరసమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నేరస్తులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని యస్.హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. ఎంబి డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూషన్, మిస్సింగ్ కేసులలో ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, యూఐ కేసులు పరిమిత లిమిట్స్ లో ఉండాలని సూచించారు. వచ్చే నెల 9న జరగనున్న జాతీయ






మెగా లోక్ అదాలత్ నందు వీలైనన్నీ ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు తమ, తమ ఏరియాలో సి.సి .కామెరాలు ఏర్పాటు చేసే విధంగా ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ ను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని, ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎన్నికల కమిషన్ ఆధీనంలో విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. సిబ్బంది ఎవ్వరూ కూడా విధినిర్వాహణలో అలసత్వం చూపరాదని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళిని తెలుసుకొని వుండాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన లోపాలను అధిగమించి, పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించుకు నేల అధికారులు అందరు కృషి చేయాలన్నారు. స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్, ఇతర జిల్లాలతో సరిహద్దు చెక్ పోస్ట్ లతో పాటు ఎస్.హెచ్.ఓ లు తమ తమ ఏరియాలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి అక్రమ రవాణాకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు. ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైని ఐపీఎస్ పండరి చేతన్, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, తొర్రుర్ డిఎస్పీ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




కేసముద్రం, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ జడ్పీ హై స్కూల్ నందు 1990-91 విద్యా సంవత్సరం ముందు 10 వ తరగతి అభ్యసించిన విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు 33వ, వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ప్రతి లీపు సంవత్సరంలో ఫిబ్రవరి 29వ తేదీన ఆత్మీయ సమ్మేళనం జరుపుకొని తమ మధురస్మృతులను నెమరు వేసుకుంటున్నట్లు తెలిపారు. కాగా తొలుత సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి మిత్రులందరు మరో మారు పరిచయం చేసుకొని ఆటపాటలతో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నల్ల కిరణ్, బాలరాజ్,రమేష్,నవాజ్ అహ్మద్, పాశికంటి శ్రీనివాస్, గాంతీ వెంకట రెడ్డి, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, చిల్లంచర్ల శ్యామ్, సాంబమూర్తి, కన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, యాకయ్య,ఐలయ్య,టి. నాగిరెడ్డి,పి.నాగిరెడ్డి అక్బర్,పి. సత్యనారాయణ తో పాటు పలువురు మిత్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు పాఠశాలకు రెండు కుట్టు మిషన్లు బహూకరణ



ధర్మసాగర్ ఫిబ్రవరి 29( సూర్య న్యూస్ )మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు రెండు కుట్టుమిషన్లు బహూకరించారు. ఈ విద్యా సంవత్సరం నూతనంగా బాలికలు అడ్మిషన్ పొందినారు.వారిలో ఒకేషనల్ స్కిల్స్ పెంపొందించేందుకు గాను ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి రాజిరెడ్డి వారి తల్లిదండ్రులు దివంగత బొద్దిరెడ్డి వెంకటమ్మల జ్ఞాపకార్థం, అలానే మరో పూర్వ విద్యార్థి ప్రస్తుత విశ్రాంత అధ్యాపకుడు ఏలుకుర్తి వాస్తవ్యులు , కేదారి వారి తల్లిదండ్రులు మల్లయ్య ,దుర్గమ్మల జ్ఞాపకార్థంగా రెండు కుట్టు మిషన్లు వితరణ చేశారు.ఈ వితరణకు స్థానిక ఉపాధ్యాయులు మరియు పాఠశాల పూర్వ విద్యార్థులైన రాజమ్మ, ధర్మ ప్రకాష్,కృష్ణమూర్తి కృషి చేశారు .ఇలానే పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ విద్యాభిమానులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ప్రస్తుత ఉపాధ్యాయ బృందం కోరుతున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో స్వర్ణలత, కవిత ,సురేష్ ,పద్మజ, కిరణ్ మై, సునీత ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గర్మిళ్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా సదానందం



టేకుమట్ల ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా దాసారపు సదానందం ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గర్మిళ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్, ఎంపీటీసీ ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా దాసారపు సదానందం, ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా లైసెట్టి శంకర్, గీద దిలీప్ రెడ్డి, ఆడేపు సంపత్, ఒల్లాల వీరస్వామి, మద్దెల కుమార్, పిట్టల వీరస్వామి, గీద లోహిత్ రెడ్డి, దాసారపు శ్రావణ్, ముఖ్య సలహాదారులుగా ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గరిమిళ్ళపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన దాసారపు సదానందం మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్, ఎంపీటీసీ ఏనుగు తిరుమలా లచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు, రామాలయ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సలిగంటి సంపత్ కుమార్, గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులందరికీ, గ్రామ పెద్దలు పుర ప్రముఖులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దల సలహాలు సూచనలతో, సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధిలో జరిగే పనులలో ఎలాంటి అవినీతి అవకతవకలకు పాల్పడకుండా, గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తిన ప్రజలందరూ సహకారంతో సమస్యను పరిష్కరించి అందరికి అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో గర్మిళ్లపల్లిని నిలుపుతానని దాసారపు సదానందం అన్నారు .

## పోలీస్ స్టేషన్ ముందు గేటును ఢీ కోట్టి వ్యక్తి మృతి



ఏటూరునాగారం, ఫిబ్రవరి 29. మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్ ముందు రోడ్ గేటును ద్విచక్ర వాహన దారుడు ఢీ కోని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నెలకొంది. వివరాల్లోకి వెళితే ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి వెంకటెశ్వర్లు(49) అనే వ్యక్తి పని నిమిత్తం చిన్నబోయిన పల్లికి వెలుతుండగా ఐటీడీఏ కార్యలయం ముందు గల మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో అక్కడే ఉన్న పోలిస్ స్టేషన్ ముందు రోడ్ గేటుకు ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలిసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.

## వరి పంట క్షేత్రాన్ని సందర్శించిన మండల వ్యవసాయ అధికారి వెంకన్న



కేసముద్రం, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న గురువారం మండలంలోని భవాని గడ్డ తండా,కాట్రపల్లి గ్రామ శివారులో యాసంగి సీజన్ లో సాగు చేసిన వరి పంట క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బి.వెంకన్న రైతులకు పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతము వరిలో ముగిపురుగు,ఆకు మచ్చ జింక్ లోపం గమనించి వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.ముగి పురుగు (కాండం తొలుచు పురుగు) నివారణకు ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ ఎస్పి అను పురుగు మందు పిచికారి చేయాలని, అదేవిధంగా ఆకు మచ్చ నివారణకు కార్బన్డిజం అను తెగులు మందు లీటర్ నీటికి ఒక గ్రాము,జింక్ లోప నివారణకు లీటర్ నీటికి రెండు గ్రాముల ముడి జింక్ లేదా జింకు ఈడిటిఏ ( కెలమిన్ జింక్) ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి వారం రోజులు రెండుసార్లు పిచికారి చేసి మోగి పురుగు, ఆకుమచ్చ తెగులు,జింక్ లోపాన్ని నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తెలిపారు. అదేవిధంగా పొలంలో అధిక మొత్తంలో నీళ్లు లేకుండా అడపాదడపా నీటి తడులు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న రైతులకు తెలిపారు.

## లారీ ఢీకొని వృద్ధురాలు మృతి

రాయపర్తి (ఫిబ్రవరి 29) మేజర్ న్యూస్ సూర్య: లారీ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని గురువారం చోటుచేసుకుంది మృతురాలి బంధువులు మరియు స్థానిక ఎస్సై వడ్డే సందీప్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో చెందిన చింతనూరు ఆండాలు 70 సంవత్సరాలు అనే వృద్ధురాలు గురువారం ఉదయం బస్టాండ్ సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ అతివేగంతో వచ్చి ఆండాలను ఢీకొట్టింది తీవ్ర గాయాలైన ఆండాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి తరలించినట్లు ఎస్సై తెలిపారు మృతురాలి బంధువుల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు

# విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి

### ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్:మెగా డీఎస్సీ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద ప్రమీల నరేష్ తెలిపారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏ బీ ఎస్ ఏఫ్ జిల్లా అధ్యక్షుడు మంద ప్రమీల నరేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్నా నిరుద్యోగులకు శుభవార్త చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. దానితో పాటుగా రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.జిల్లాలో, రాష్ట్రములో ఉన్న పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్



విడుదల చేయాకపోవడంతో విద్యార్థులు పై చదువులకు పోవాలంటే ఆయా ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేదిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అన్నారు. స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థుల అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో ఉంటున్నారని అందువల్లా విద్యార్థుల తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. రాష్ట్రములో ఎక్కడెక్కడ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయే వాటిని గుర్తించి వాటికి కూడ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బీ ఎస్ ఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు మచ్చ పవన్ కళ్యాణ్, నరేందర్, ప్రణయ్, అఖిల్, సుకురా, సూర్య, సాయి కిరణ్, వెంకటేష్, రాజ్ కుమార్, పృథ్వి రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే




హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హనుమకొండ కేయూ రోడ్ జంక్షన్ నుండి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమాన్ నగర్ నుండి కేయూ రోడ్ లోని శారద ఫంక్షన్ హాల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిరబోయిన కర్ణాకర్ సహా వెయ్యి మంది బీఆర్ఎస్ నుండి సిపిఐలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సిపిఐలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అధికారం కోసమే పని చేస్తున్న పార్టీలకు ఎన్నికలపుడే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని, కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. దేశంలో వందేళ్లుగా అనేక త్యాగాలతో పునీతమై సజీవంగా ఉన్న పార్టీ సిపిఐ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం లక్షలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ దని అన్నారు. హనుమకొండలో బి ఆర్ భగవాన్ దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని, సిపిఐ నాయకులు పేదల గురించే ఆలోచిస్తారని అన్నారు. గాలి, నీరు, భూమి,ఆకాశం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమని అన్నారు. అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే ఉన్నా ప్రజలందరి గొంతుకగా నిలిచారని, కార్మిక, శ్రామికుల గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## సిరబోయిన కర్ణాకర్ సహా వెయ్యి మంది సిపిఐలో చేరిక

కూటమిలో భాగంగా వరంగల్ ఎంపి స్థానాన్ని కూడా అడుగుతున్నామని, వరంగల్ స్థానం గెలిపించుకునేందుకు మనమంతా సిద్దంగా ఉండాలని కోరారు. తిరిగి మాతృ సంస్థ లో చేరిన సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ మాట్లాడుతూ తామంతా తిరిగి మాతృ సంస్థ సిపిఐ లోకి రావడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పార్టీ ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చినా విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, షేక్ బాష్ మియా, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఏశబోయిన శ్రీనివాస్, బుస్సా రవీందర్, కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, గన్నారపు రమేష్, గుండె బద్రి,లలిత, రమ, రవి, రమేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ బార్‌లో ఘనంగా కల్చరల్ కార్యదర్శి బర్త్డే వేడుక




వరంగల్ లీగల్: ఫిబ్రవరి 29: మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ బార్ అసోసియేషన్ స్పోరట్స్ ,కల్చరల్ కార్యదర్శి, న్యాయవాది మంద విజేందర్ పటేల్ బర్త్ డే వేడుకను బార్ అసోసియేషన్ హాలులో సీనియర్, జూనియర్ న్యాయవాదుల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. లీపు సంవత్సరంలో ప్రతి నాలుగేళ్లకోసారి తాను తన బర్త్డే జరుపుకుంటానని, ఈసారి న్యాయవాదుల సమక్షంలో తన జన్మదిన వేడుక నిర్వహించినందుకు ఎంతో ఆనందంగా ఉందని తనకు అభినందనలు తెలిపి దీవెనలు అందించిన పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులకు మంద విజయేందర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు వై శ్యామ్ సుందర్ రెడ్డి, ఎలుకుర్తి ఆనంద్ మోహన్, సీనియర్ న్యాయవాదులు వద్దిరాజు వెంకటేశ్వరరావు, గణేష్, ఎం సదాశివుడు, జలంధర్ రెడ్డి ,మాతంగి రమేష్ బాబు ,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కెపి ఈశ్వర్నాథ్, న్యాయవాదులు సుభాష్, గుర్రాల వినోద్ కుమార్, అనిల్ సహా పలువురు జూనియర్, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.



## సమన్వయంతో పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మండల వైద్యాధికారిణి పోరండ్ల నాగరాణి



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ సూర్య: మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని మొగుళ్ళపల్లి వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు, అంగన్వాడి కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి పోలియో చుక్కలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని 5 సంవత్సరా లున్న పిల్లలు 3341 మంది ఉన్నారని, వారందరికీ పోలియో చుక్కలు వేయాలని కోరారు. పోలియో చుక్కలు వేసేందుకు మండలంలో 28 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలియో చుక్కలు వేసుకోని పిల్లల కోసం మార్చి 4, 5న వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మొగుళ్ళపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా వైద్య సిబ్బందికి మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, ఫిబ్రవరి 29, సూర్య న్యూస్ : శాయంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ సోదరుడు కుసుమ వెంకట కృష్ణ కుమారుడు సాయి ప్రీతమ్ తేజావతి దంపతుల ను గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆశీర్వదించారు. నేరుడుపల్లి గ్రామానికి చెందిన రాదారపు ఐలయ్య కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకల్లో గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్): సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285 జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ 18వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో సేవాలాల్ మహరాజ్ భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజులలో శంకుస్థాపన చేయించుట కు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషము కట్టుబొట్టు మన యొక్క సాంప్రదాయాలు మన యొక్క పద్ధతులు కూడా కాపాడుకుంటేనే మనం




పలానా ట్రైబల్ ఒక లంబాడిగా గుర్తిపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మననుండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మాజీ ఎంపి సీతారంనాయక్ మాట్లాడుతూ చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. మాజీ గ్రంధాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా వుండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోషం డి డి, డిఎస్పి రవీందర్, బంజారా ముఖ్య స్థానిక నాయకులు, పాల్గొన్నారు.






# నేడు మేడిగడ్డకు రానున్న కేటీఆర్

మొదటి పేజీ తరువాయి..

ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే తారక రామారావు తో పాటు బి ఆర్ ఎస్ నాయకులు శుక్రవారం రానున్నారు ఈ నేపథ్యంలో పెద్దపల్లి జడ్పీ చేర్మెన్ పుట్టమధు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ తో పాటు ఆపార్టీ రాష్ట్రనాయకులు గురువారం మేడిగడ్డ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రభుత్వం విషపూరిత ప్రచారాలు చేస్తున్నదని వాటిని తిప్పికొట్టేందుకు చలో కాళేశ్వరం పై మాజీమంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన విషయం విధితమే. కాగా నేడు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్ట్ పర్యటనకు టిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో మేడిగడ్డకు రానున్నారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా పరిషత్, మంథని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చైర్మన్ పుట్ట మధుకర్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, లు మేడిగడ్డ వద్ద వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో కరపత్రం విడుదల చేశారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చ కొట్టడానికి ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను తొలగించి మరమ్మత్తులు చేసి ప్రాజెక్టును పునరుద్ధరించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం అసత్య ఆరోపణలతో టిఆర్ఎస్ పార్టీని బదనాం చేసే కుట్ర పండుతుందని కుట్ర పన్నుతోందని వారు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ భారీ ఎత్తిపోతల ప్రాజెక్టుగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న చిన్న సాంకేతికలోపాలను భూతద్దంలో చూపిస్తూ ప్రాజెక్టు ప్రతిష్టను మంటగల్పుతున్నారని వారు



విమర్శించారు. ఓట్ల కోసం రైతుల నోట్ల మట్టి కొట్టే పనులను మానుకోవాలని వారు హితావు పలికారు. ప్రాజెక్టుపై నిజా నిజాలను నిగ్గు తేల్చి ప్రజలకు వాస్తవాలను తెలుపడానికి నేడు కాళేశ్వరం ప్రాజెక్టుకు సందర్శనకు టిఆర్ఎస్ పార్టీ శ్రీకారం చుట్టిందని వారన్నారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గెల్లు శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, బాల మల్లు, జక్కు రాకేష్ లతోపాటు పలువురు మండల స్థాయి నాయకులు నియోజకవర్గం స్థాయి నాయకులు ఉన్నారు.

## పరకాల ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నారాయణ



పరకాల, ఫిబ్రవరి 29, సూర్య న్యూస్: పరకాల రెవెన్యూ డివిజన్ అధికారిగా డాక్టర్ నారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. పరకాల రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్య తలు చేపట్టిన డాక్టర్ నారాయణను పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనం గా సన్మానించారు.

# ప్రజలకు స్వచ్ఛమైన భగీరథ నీటిని అందించాలి



## నీటి శుద్దీకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

గణపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ సూర్య: నీటి శుద్దీకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం గణపురం మండలం, గాంధీనగర్ లో నిర్మించిన వాటర్ గ్రిడ్ పంపు హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని నీటి సామర్థ్యత, పంపింగ్, నీటి శుద్ధీ కరణ ప్రక్రియ, నీటి ప్రమాణాలను పరీక్ష చేసే విధానాన్ని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు ప్రమాణాలను మైలారం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటిని గ్రిడ్ లో పనిచేసే ల్యాబ్ టెక్నిషియన్ లతో నీటి నాణ్యతను పరీక్ష చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి సరఫరా త్రాగునీరు వినియోగం పై కలెక్టర్ స్వయంగా వెళ్లి కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇందుకు కావలసిన మౌలిక ఆర్థిక



పరమైన అంశాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ డబ్ల్యుఎస్ ఈ ఈ మణిక్యరావు, ఈ ఈ నిర్మల, గ్రిడ్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ (సూర్య)త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(ఎన్ ఐ ఎల్ పి) ప్రారంభం పై గురువారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం లో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ ఐ ఎల్ పి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 15 సంవత్సరాలపైన వయస్సు గల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అక్షరాస్యత ను పెంపొందించడం ,క్రిటికల్ లైఫ్ స్కిల్స్, వృత్తి నైపుణ్యాల ను అభివృద్ధి పర్చడం, ప్రాథమిక విద్య,చదువు కొనసాగించేలా చూడడం వంటి ఐదు ప్రధాన అంశాలను ప్రామాణికం తీసుకొని ఇంటింటి కి సర్వే నిర్వహించి జిల్లాలో 15 సం.పైబడిన 19808 మందిని గుర్తించడం జరిగిందని, యూడైస్ యాప్ ద్వారా వారి వివరాలు నమోదు చేసి , ఆన్లైన్ ద్వారా బోధన తరగతులు నిర్వహించిన అనంతరం పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారినీ అక్షరాస్యులుగా గుర్తించి సర్టిఫికేట్ అందజేయ బడుతుందని తెలిపారు. అక్షరాస్యులు కానివారు నేరుగా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని, ఇట్టి స్కీం ప్రధానంగా బోధన మరియు అభ్యాసం కోసం స్వచ్ఛందం గా అందించే సేవల పై ఆధారపడి ఉంటుందని, కావున వాలంటీర్లు కూడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఈ సందర్భం గా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ వాసంతి,డి ఆర్ డి ఓ కౌసల్య, జిల్లా సంక్షేమ అధికారి శారద,జిల్లా ఎస్ టి సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా బి సి వెల్ఫేర్ అధికారి పుష్పలత, డి ఐ ఓ మాధవ రావు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యానికి మార్గదర్శకమే 'తెనుగు పత్రిక'

### సాహిత్య రంగంలో ఒద్దిరాజుల రచనలే అగ్ర భాగం

### ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్



ఇనుగుర్తి ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణంలో ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల బాలికల కు ఉచిత వైద్య శిబిరము,వాటర్ బాటిల్ పంపిణీ, విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒద్దిరాజు వంశస్థులు మరియు ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఒద్దిరాజు సోదరులను స్మరించుకుంటూ, వారు చేసిన సేవలు మరువలేనివని ఒద్దిరాజు సోదరులు మొట్ట మొదటిసారిగా తెలుగు దినపత్రికను 1922 సంవత్సరం ఆగస్టులో ప్రారంభించారు. 500 ప్రతులతో ఆరంభమై ఆరు సంవత్సరాలు తెలంగాణ ప్రజా చైతన్యానికి దోహదం చేసింది. అప్పట్లో చుట్టూ అడివి ఉండి సరైన సౌకర్యాలు రవాణా లేని గ్రామం కావడం చేత వీరి భాష సేవ ఒక కాలానికే పరిమితమై తదనంతరం మరుగున పడిపోయింది. ఒద్దిరాజు సోదరులు కలిసి మొట్టమొ దటగా ఋఊపదేశ రత్నమాల' అనే పుస్తకాన్ని అచ్చు వేయడం జరిగింది. కావున వీరి నిరంతరం కృషి వలులు. కాబట్టి ఒద్దిరాజు సోదరుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఒద్దిరాజు సోదరుల జ్ఞాపకాలు నెమరవేసుకుంటూ విద్యార్థులకు చాలా చక్కగా అర్థమయ్యే అటువంటి విధంగా వార్షిక పరీక్షలు ఉద్దేశించి మోటివేషన్ క్లాసెస్ దామోదర్ చేత నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులను, ఒద్దిరాజు వంశస్థులను శాలువాలతో సన్మానించడం జరిగి నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.రూపారాణి, విశిష్ట అతిథి ఒద్దిరా జు సుభాష్ చందర్, రంగరాజు పద్మజ, ఒద్దిరాజు మన్మధరావు, ఒద్దిరాజు దిశ, ఇనుగుర్తి తాజా మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బిజెపి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు రామ్ చంద ర్రావు, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్, పిహెచ్సి డాక్టర్ సురేష్, బిఆర్ఎస్ మండల వర్కిం గ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, ఒద్దిరాజు వసంతరావు, రిటైర్మెంట్ టీచర్ సోమ నరసయ్య, పిఈటి రాజేందర్, ఏఎన్ఎం కవిత, ఉపాధ్యాయ బృందం, ఇనుగుర్తి గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన, కలెక్టర్




జనగామ అర్బన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షల సరళని జనగామ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.జిల్లాలో మొత్తం (18) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 9140 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయుటకు పరీక్షా కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు,పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.స్క్రైబ్ విధానం ద్వారా పరీక్ష రాసే విద్యార్థినికి అందించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లకు గురి కాకుండా ఉండేందుకు టెలిమానస్ అనే 14416 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు అందులో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిపుణులు అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఆయన వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్, సెంటర్ ఇన్చార్జి సిపిఓ ఇస్మాయిల్, కళాశాల ప్రిన్సిపల్ ఉన్నారు,



## 108 లో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి



మహాదేవపూర్ ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ సూర్య: పలిమేల మండలంలోని లెంకలగడ్డ గ్రామానికి చెందిన శారద గురువారం 108 అంబులెన్స్ లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. గర్భిణీ అయినా శారదకు నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేయగా 108 సిబ్బంది గర్భిణీ అయినా శారదను మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువై 108 అంబులెన్స్ లోనే ప్రసవించింది. ఈ టి పి సి డాక్టర్ గోపి సలహాల మేరకు 108 సిబ్బంది ఈ ఎంటీ రాజు, పైలెట్ సంపత్ లు డెలివరీ చేసి తల్లి బిడ్డలను మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు.తల్లి బిడ్డలు క్షేమంగా ఉండటంతో 108 సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పర్వతగిరి ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సొసైటీ చైర్మన్ బాలరాజు



పర్వతగిరి (ఫిబ్రవరి 29) సూర్య న్యూస్: పర్వతగిరి ఎస్సైగా విధుల్లో చేరిన జి వెంకన్నను చౌటపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గంధం బాలరాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బోకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్, నాయకులు నరసింహ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ అంబాసిడర్లు ఓటర్ల నమోదుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి




### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ (సూర్య)క్యాంపస్ అంబాసిడర్లు ఓటర్ల నమోదుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు.భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్ గా గుర్తించిన విద్యార్థిని, విద్యార్థుల తో జరిగిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఓటర్లలో సమర్ధవంతంగా చైతన్యం కల్పించుటకు పలు సూచనలు చేశారు. కాలేజీలో బృందాలుగా ఏర్పడి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ అవగాహనతో పాటు 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి యువకులు ఇప్పటి వరకు ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేయనట్లైతే ఫామ్ 6 ద్వారా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు ఎక్కువగా సంచరించు ప్రాంతాలైన బస్ స్టేషన్ , రైల్వే స్టేషన్, మార్కెట్ పరిసరాల్లో ఫ్లాష్ మాబ్, స్కిట్ తదితర వినూత్న కార్యక్రమాల ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించి ఓటరు శాతాన్ని పెంచే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సురక్షిత, భద్రతపై ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు.గత శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గుటకు అర్బన్స్ యూత్ కారణమని , తక్కువ వోటింగ్ జరిగిన పోలింగ్ కేంద్ర ప్రాంతంలో ప్రత్యేక వహించాలని అన్నారు.రానున్న లోకసభ ఎన్నికల్లో ఇలాటి పరిస్థితులు పునరావృతం




కాకుండా ప్రజలు, యువకుల్లో చైతన్యం కల్పించాలన్నారు.ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిసేలా జిల్లాలోని ప్రతి డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రజలకు, యువతకు అవగాహన కల్పించుటకు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ , జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, జిల్లా లోని డిగ్రీ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నదే కెసిఆర్ కుటుంబం

### భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం చేసి మేడిగడ్డకు ఎలావస్తారు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు. దుర్గయ్య

మహాదేవపూర్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కుటుంబ అంతా దోచుకున్నారని. ఈ ప్రాంత రైతులకు పరిహారం అందించక అన్యాయం చేశారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య, మహాదేవపూర్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు ఆరోపించారు.భూములు ఇచ్చిన రైతు లకు అన్యాయం చేసి మా ప్రాంత రైతుల నోట్లో మట్టి కొట్టారని ప్రాజెక్టు ల పేరుతో తెలంగాణ సంపదంత దోచుకున్నారుకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంచినీళ్ల దుర్గయ్య తీవ్ర స్థాయిలో ఆరోపించారు.తెలంగాణ సంపాదన అంతా దోచుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ మొఖం పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నారని వారు ప్రశ్నించారు.మా ప్రాంత రైతుల విలువైన భూములను దోచుకొని మా ప్రాంత రైతులకు ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీటినైనా అందించలేదని వారు అన్నారు.గత సంవత్సరం పంపు హౌస్ , మోటార్ల మునిగితే స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సందర్శనకు వస్తే కనీసం ప్రాజెక్టు మోటార్లను చూడటానికి కూడా అనుమతించకుండా పోలీసులతో 144వ సెక్షన్ విధించడం గత ప్రభుత్వ నాయకులు మర్చిపోయారా? మా ప్రాంతంలో నిర్మించిన మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ప్రాజెక్టు లోని భూ నిర్వాసితులకు ఎంత నష్టపరిహారం ఇచ్చారో, మీ




ప్రాంత రైతులకు ఎంత నష్టపరిహారం ఇచ్చారు గుర్తుంద కెసిఆర్ ప్రభుత్వం ఇంత దోచుకుందో మా ప్రాంత రైతులందరికి తెలుసు అని అన్నారు. గతంలో కన్నెపల్లిలో మోటార్లు మునగగా ఆ తర్వాత మేడిగడ్డ బ్యారేజీ కుంగడం అన్నారం ప్రాజెక్టు కు బుంగలు పడి ఏ టైం లో ఏమవుతుందో అని ఈ ప్రాంత ప్రజలు రైతులు ఎంతో భయపడుతూ జీవనం సాగిస్తున్నారని వారు అన్నారు.మేడిగడ్డ పిల్లర్లు కుంగితే గత ప్రభుత్వం కుట్రకోణం ఏదైనా ఉందా అని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసునని మీరు చేసిన తప్పులను అవినీతిని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ బయట పెడుతుందోనని రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీటు అయినా గెలవలేక పోతామని భయపడి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నట్టు వారు ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి ప్రాజెక్టు సందర్శనకు రావాలని లేకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదని వారు హెచ్చరించారు.